తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ | మంగళవారం | 24 - 03 - 2026 | ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి | పేజీలు : 4

# మోత్కూరు గ్రంథాలయ చైర్మన్ మత్స్యగిరికి ఘన సన్మానం

## సన్మానించిన విశ్వభారతి విద్యార్థుల బృందం



**ప్రజావారధి/మోత్కూరు**

మోత్కూర్ శాఖా గ్రంథాలయ చైర్మన్‌గా రెండోసారి నియమితులైన విశ్వభారతి స్కూల్ విద్యార్థి కోమటి మత్స్యగిరిని సోమవారం గ్రంథాలయంలో విశ్వభారతి స్కూల్ విద్యార్థుల బృందం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. గ్రంథాలయ అభివృద్ధికి మత్స్యగిరి ఎంతో కృషి చేశారని, పుస్తకాల సేకరణ చేపట్టి గ్రంథాలయానికి వేల పుస్తకాలు సేకరించారని అభినందించారు. గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని, అందుకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వభారతి స్కూల్ అప్పటి టీచర్లు పురుగుల రాములు, బయ్యని రాజు, సజ్జనం మనోహర్, పూర్వ విద్యార్థులు పురుగుల శ్రీను, బొల్లేపల్లి శ్రావణ్, అవిశెట్టి రాజు, ఎడ్ల శ్రీకాంత్, నిలిగొండ సైదులు, జినుకల రమేష్, చొల్లేటి నరేష్, మన్నే కరుణాకర్, పురుగుల భాస్కర్, నిలిగొండ మహేష్, జినుకల యాకన్న, దుబ్బాక అశోక్, ఎండి.అక్బర్, ఎడ్ల పాండు, జటంగి నాగరాజు, నిలిగొండ మహేష్, దొంతోజు నవీన్, నారబోయిన ఉపేందర్, లైబ్రరీ ఇంచార్జి చిలకమర్రి బాబుచారి, మందుల మల్లేష్, హరిబాబు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం



## అన్నదానం చేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న

**ప్రజావారధి/మోత్కూరు**

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం మోత్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న తన సతీమణి కళ్యాణి పుట్టినరోజు సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బొల్లెపల్లి శ్రావణ్, శ్రీధర్, ఆలయ కమిటీ సభ్యులు బుర్ర కృష్ణ, బుర్ర యాదయ్య, అంజయ్య, సంతోష్, అన్నెపు నర్సింహ, అన్నెపు వెంకన్న, సజ్జనం పాండు, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రధానమంత్రి సంసద్ ఖేల్‌లో..

# దత్తప్పగూడెం క్రీడాకారుల ప్రతిభ



**ప్రజావారధి/మోత్కూరు**
భువనగిరిలో నిర్వహించిన ప్రధానమంత్రి సంసద్ ఖేల్ క్రీడాపోటీల్లో మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. వాలీబాల్‌లో ప్రథమ, కబడ్డీలో ద్వితీయ బహుమతులు గెలుచుకున్నారు. బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ ఆధ్వర్యంలో భువనగిరిలోని ప్రభుత్వ కాలేజీ ఆవరణలో ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న దత్తప్పగూడెం

## బహుమతిగా రూ.75 వేలు అందుకున్న క్రీడాకారులు

## అభినందించిన బీజేపీ నాయకులు

క్రీడాకారులు వాలీబాల్‌లో ప్రథమ, కబడ్డీలో ద్వితీయ బహుమతులు గెలుచుకోగా రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా చేతుల మీదుగా షీల్డులు, ప్రశంసాపత్రాలతో రూ.75 వేల నగదు బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య, సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతరెడ్డి, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, మోత్కూర్ మండల అధ్యక్షుడు గూదే మధుసూదన్ యాదవ్, ఉపాధ్యక్షులు గుంటి సతీష్, రాధారపు మల్లేష్ తదితరులు అభినందించి శుభాకాంక్షలు చెప్పారు.

## ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్‌గా చింత నరేందర్



**ప్రజావారధి/శాలిగౌరారం**
శాలిగౌరారం మండలం పెర్కకొండారం గ్రామానికి చెందిన చింత నరేందర్ మోటివేషనల్ స్పీకర్ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో శిక్షణ పొందారు. ఈ సందర్భంగా చింత నరేందర్ మాట్లాడుతూ విద్యార్థులు, యువతకి ప్రేరణ కలిగించి వారు లక్ష్యాలు సాధించే విధంగా విజ్ఞానంతో పాటు నైపుణ్యాలు అందించడం, సమాజ సేవతో దేశాభివృద్ధిలో భాగస్వామి కావడమే తన కర్తవ్యమన్నారు. నల్గొండలో జరిగిన కార్యక్రమంలో నేషనల్ హెడ్ బోర్డ్ మెంబర్ నూనె సుదర్శన్ చేతుల మీదుగా మోటివేషనల్ స్పీకర్ సర్టిఫికెట్ అందుకున్నట్లు తెలిపారు.



# సీఎం స్థాయిలో ఉండి అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటు

## సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు రాంపాక నాగయ్య

- 28 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీల అమలేది
- బీఆర్ఎస్ చేపట్టిన పనులకే తిరిగి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

ప్రజావారధి/మోత్కూరు

సీఎం స్థాయిలో ఉండి రేవంత్‌రెడ్డి ప్రజలకు పచ్చి అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటని సర్పంచుల ఫోరం మోత్కూరు మండల మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకులు రాంపాక నాగయ్య విమర్శించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిద్దిపేటలో ఫాంఆయిల్ ఫ్యాక్టరీకి కాంగ్రెస్ ప్రభుత్వమే శ్రీకారం చుట్టిందని బహిరంగ సభలో సీఎం నిస్సిగ్గుగా అబద్ధాలు చెప్పారని, 2022 ఏప్రిల్ 13న బీఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి మంత్రులు నిరంజన్‌రెడ్డి, హరీష్ రావు, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారని తెలిపారు. హరీష్‌రావు కృషితో సిద్దిపేటలో ఫాంఆయిల్ ఫ్యాక్టరీ ఏర్పడిందని, అది ఎవరి హయాంలో ఏర్పడిందో ఆ ప్రాంత రైతాంగానికి తెలుసన్నారు. 28 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి చేసిందేమిటో చెప్పాలని, తెలంగాణ ప్రజలంతా మీ పాలనను గమనిస్తున్నారని, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా అబద్ధాలతో పాలన చేస్తున్నారని విమర్శించారు. గత బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులకే తిరిగి ప్రారంభోత్సవాలు, శంకుస్థానలు చేస్తున్నారని తెలిపారు. కుల, మతాలకతీతంగా కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ఏ సభ పెట్టినా, మీటింగ్ పెట్టినా సీఎం రేవంత్‌రెడ్డి నోటి దురుసుతో కేసీఆర్‌ను, బీఆర్ఎస్ నాయకులను తిట్టడం మానుకుని తెలంగాణ రైతులు, ప్రజల గురించి ఆలోచించాలన్నారు. కాంగ్రెస్ నాయకులను తొక్కుకుంటూ వచ్చి సీఎం కుర్చీలో కూర్చున్నానని చెప్పుకునే రేవంత్ రెడ్డి ముందు ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలను, 420 హామీలను అమలు చేయాలని, అబద్ధాల ప్రచారం మానుకుంటే బాగుంటుందన్నారు.

# టెన్త్ స్టూడెంట్స్‌కు మూడోరోజు మజ్జిగ పంపిణీ



ప్రజావారధి/శాలిగౌరారం

శాలిగౌరారం మండ లంలో టెన్త్ పరీక్షలు రాస్తున్న స్టూడెంట్స్‌కు శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చైత్ర ఫౌండేషన్ ఆర్థిక సహ కారంతో మజ్జిగ పంపిణీ కొనసాగుతుంది. సోమవారం శాలిగౌరారం, మాదారం ఉన్నత పాఠశాలలు, శాలిగౌరారం గీతాంజలి స్కూల్ లోని మూడు పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో చైత్ర ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో అందజేసిన మజ్జిగను శాలిగౌరారం ఎంఈవో మందుల సైదులు పంపిణీ చేశారు. ఈ కా ర్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ బుడిగె శ్రీనివాసులు, క్లబ్ డీసీ మెంబర్ డెంకల సత్యనారాయణ, మెంబర్లు రామడుగు వెంకట్రా మశర్మ, గుండ్ల రామ్మూర్తి, ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
24 - 03 - 2026



# దళితబంధు రెండో విడత

# నిధులు విడుదల చేయండి

## యాదాద్రి కలెక్టర్‌కు మోత్కూరు, అడ్డగూడూరు మండలాల దళితబంధు లబ్ధిదారుల విన్నపం

- రెండో విడతలో 254 మంది లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అయ్యాయి
- సీఎం రేవంత్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఉత్తర్వులిచ్చినా విడుదల చేయడం లేదు
- ఖాతాలపై ఫ్రీజింగ్ ఎత్తేసి ఉపాధి కల్పించాలని వినతి

ప్రజావారధి/మోత్కూరు

దళితబంధు పథకంలో రెండో విడతలో లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసిన నిధులను విడుదల చేయాలని కోరుతూ సోమవారం మోత్కూరు, అడ్డగూడూరు మండలాల లబ్ధిదారులు యాదాద్రి కలెక్టర్‌కు విన్నవించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో దళిత కుటుంబాలకు, యువతకు ఉపాధి కల్పించి ఆర్థికంగా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో దళితబంధు పథకం అమలు చేశారని, అందులో భాగంగా రెండో విడతలో మోత్కూరు, అడ్డగూడూరు మండలాల్లో 254 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారని, 2023 అక్టోబర్‌లో లబ్ధిదారుల ఖాతాల్లో రూ.10 లక్షలకు గాను రూ.3 లక్షల చొప్పున ప్రభుత్వం జమ చేసిందని, ఈలోగా అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో గ్రౌండింగ్ నిలిచి పోయిందని తెలిపారు. సుమారు రెండున్నర సంవత్సరాలు కావస్తున్నా ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయిన నిధులను ఫ్రీజింగ్‌లో పెట్టిందని, దీంతో నిరుపేద దళితులు ఉపాధి అవకాశాలు కోల్పోయి నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.10 లక్షలు ఇస్తే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దళితబంధు పథకంలో రూ.12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. గత కలెక్టర్‌కు కూడా పలు మార్లు విన్నవించామని, ఎమ్మెల్యేలు, మంత్రులకు మొర పెట్టుకున్నామని, ఎస్సీ కార్పొరేషన్ ఈడీకి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు కూడా వినతిపత్రాలు అందజేశామని తెలిపారు. గత ఎన్నికలకు ముందు లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయిన నిధులను విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం కూడా ఉత్తర్వులు ఇచ్చారని, వాటిని కూడా అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు చెందిన 254 మంది లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయిన రూ.3 లక్షలు డ్రా చేసుకునేలా ఆదేశాలిచ్చి దళిత యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.నరేందర్, ఇ.అంజయ్య, బందెల శ్రీను, శంకర్, అబ్బులు, గిరిబాబుతో పాటు మోత్కూరు, అడ్డగూడూరు మండలాల లబ్ధిదారులు పాల్గొన్నారు.